పొట్టి శ్రీరాములు పోరాటం స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: అమరజీవి పొట్టి రాములు చేసిన ప్రాణత్యాగం, పోరాటం నేటి యువతకు స్ఫూర్తి దాయకమని కలెక్టర్ వేణుగోపాల రెడ్డి అన్నారు. పొట్టి శ్రీరాములు 123వ జయంతిని పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి కలెక్టర్, సంయుక్త కలెక్టర్ రాజకుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రజల సంస్కృతిని కాపాడటానికి, తెలుగు ప్రజలకు ఒక ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే లక్ష్యానికి దీక్షాదక్షుడై అమరులైనారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం.వెంకట శివరామిరెడ్డి, ఆర్డీవో ప్రభాకర్ రెడ్డి, డీఆర్డీఏ పీడీ హరిహర నాథ్, డియంఅండ్‌హెచ్‌ఓ డా.శ్రావణ్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తాడికొండ : నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు 122వ జయంతి ఘనంగా జరిగింది. అలాగే మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తాడికొండలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలుచోట్ల శాఖ గ్రంథాలయ అధికారి గింజుపల్లి శ్రీనివాసరావు , సీపీఎం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు, గుంటూరు ఏమేశ్వరరావు, సత్యనారాయణ, ప్రభాకర్ రావు, గంగాధర్, ఆర్యవైశ్య సంఘ నాయకులు బూసెట్టి వెంకటేశ్వరరావు, చుండూరు నాగేశ్వరరావు, వెంకట్రావు పాల్గొన్నారు.

మీడియా డివైజ్ డిస్ప్లే ఫీజులు వసూళ్లపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరంలో పెండింగ్‌లో ఉన్న మీడియా డివైజ్ డిస్ప్లే ఫీజుల వసూళ్ళపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, ఫీజులు చెల్లించని సంస్థల బోర్డ్‌ల తొలగింపు చేపట్టాలని పట్టణ ప్రణాళిక అధికారులను నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. గురువారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో మీడియా డివైజ్ బకాయిల వసూళ్ళలో పట్టణ ప్రణాళిక అధికా రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఫీజులు చెల్లించని వారి బోర్డ్‌లు తొలగించడం, వసూళ్ళకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బకాయిలను వార్డ్ సచివాలయాల వారిగా కేటాయించి, ప్లానింగ్ కార్యదర్శులకు, టి.పి.ఎస్.లకు లక్ష్యాలను నిర్దేశించి, ప్రతి రోజు సమీక్ష చేయాలని సిటి ప్లానర్‌ని ఆదేశించారు. రోడ్ విస్తరణ పనులు పూర్తి అయిన ప్రాంతాల్లో ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని డ్రైన్ నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. రోడ్ల విస్తరణ జరుగుతున్న ప్రాంతాల్లో టి.డి.ఆర్. బాండ్లు ఇవ్వడానికి ప్రాసెస్ చేయాలని, ముందుగా ఆధార్ వ్యాలిడేషన్ చేయాలని ఆదేశించారు. కోర్ట్ కేసుల్లో కౌంటర్లు, అఫిడవిట్లు పక్కాగా నమోదు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సిటి ప్లానర్ మూర్తి, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, ఏ.సి.పి.లు కాలేష, బాబురావు, అజయ్ కుమార్, అశోక్ కుమార్, అజయ్ కుమార్, టి.పి.ఎస్.లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

భాస్కర్ రెడ్డి సేవలు మరువలేం: జర్నలిస్టులు

విశాలాంధ్ర-గుంటూరు : పాత్రికేయ రంగానికి, ఏపీయూడబ్ల్యూజేకి సీనియర్ జర్నలిస్టు కేవీ భాస్కర్ రెడ్డి అందించిన సేవలు మరువలేమని పలువురు జర్నలిస్టులు అన్నారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో కేవీ భాస్కర్ రెడ్డి సంస్మరణ సభ స్థానిక బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌ఓ కార్యాలయంలో గురువారం జరిగింది. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎస్ఎస్ మీరా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యూనియన్ కోసం భాస్కర్‌రెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు కొనియాడారు. ఇటీవల మరణించిన జర్నలిస్టులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు పుల్లగూర భక్తవత్సలరావు, ఏకే మోహన్ రావు, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ, ఐజేయూ సభ్యులు గిరిధర్ కుమార్, విజయవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మరాజు చలపతిరావు, యూనియన్ నాయకులు వీఎల్ నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కే రాజా సాహెబ్, సహాయ కార్యదర్శి ఎం.షరీఫ్, పి.శ్రీనివాసరావు, షేక్ గౌస్ బాషా, గుంటూరు నగర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, కార్తీక్ రెడ్డి, ఎస్.సత్యనారాయణ శర్మ, ఆసిఫ్, నాగూర్, భరత్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా / बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

లక్ష్మీపురం బ్రాంచి :
డి.నెం. 5-87-6, లక్ష్మీపురం మెయిన్ రోడ్డు, గుంటూరు. ఫోన్ : 0863-2272003

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు అనుబంధం -IV-ఎ (రూల్ 6 (2) & 8 (6) చూడవలెను)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6 (2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత (లు), తనఖాదారు (లు) మరియు హామీదారు (లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / చార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి వున్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు " ఏదైతే ఉన్నదో అదే " ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత (లు) / తనఖాదారు (లు)/హామీదారు (లు)/ సెక్యూర్డ్ అసెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర /ఇ-వేలం తేది & సమయం, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	బకాయి మొత్తము	రిజర్వుధర, ధరావత్తు & బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం/భౌతికం	ఆస్తి తనిఖీ యొక్క తేది&సమయం
ఋణగ్రహీత : మెస్సర్స్ విజయలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ : శ్రీ ముప్పాల శ్రీనివాసరావు, డి.నెం. 328-26/బి, అప్‌స్టెయిర్స్, కుందులరోడ్డు, కమ్మ హాస్టల్ ప్రక్కన, బృందావన్ గార్డెన్స్, గుంటూరు-522005. 2) శ్రీ ముప్పాల శ్రీనివాసరావు, తండ్రి : ముప్పాల అప్పారావు, ఫ్లాట్ నెం. 2-బి, రామ్స్ ద్వారకా రెసిడెన్సీ, మసీద్ క్రాస్ రోడ్డు, 4వ లైన్, ఎస్‌వీఎస్ కాలనీ, గుంటూరు - 522006. హామీదారు : శ్రీమతి ఉప్పల నాగమణి, భర్త : ఉప్పల నాగేశ్వరరావు, డి.నెం. 4-20-4/ఎ, 6వ లైన్, సిద్ధార్థ నగర్, వికాస్ నగర్ ఎక్స్‌టెన్షన్, కొరిటిపాడు, గుంటూరు - 522006	గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ డిస్ట్రిక్ట్, కొరిటిపాడు గ్రామ డి.నెం. 6/1బి, డోర్ నెం. 4-20-4/ఎ, 6వ లైన్, సిద్ధార్థనగర్, వికాస్ నగర్ ఎక్స్‌టెన్షన్, కొరిటిపాడు, మహాలక్ష్మి గుడికి దక్షిణం వైపున 145.80 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆర్‌సిసి గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ నివాస భవనం, అందలి తదుపరి నిర్మాణముతో సహా. హద్దులు : తూర్పు : కరసాని రోసిరెడ్డి గారి ఆస్తి - 50 అ॥, దక్షిణం : బి. శ్రీధర్ (మహాలక్ష్మి గుడి) గారి ఆస్తి, పడమర : రోడ్డు - 51 అ॥, ఉత్తరం : బొర్రా శివప్రసాద్ రావు - 26 అ॥	బకాయి మొత్తం : రూ. 1,08,95,938/- (అక్షరాలా ఒక కోటి ఎనిమిది లక్షల తొంభై ఐదు వేల తొమ్మిది వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) + 03-07-2022 నుండి వడ్డీ + చెల్లించని ఇతర ఖర్చులు మొ॥	రిజర్వు ధర : రూ. 96,00,000/- ధరావత్తు : రూ. 9,60,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/- ఈ వేలం తేది & సమయం : ది. 27-04-2023 మ॥ 2.00 గం. నుండి సా॥ 6.00 గం. వరకు	నిర్మాణాత్మక	తేది : 21-04-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి

మరిన్ని వివరాలకు క్యూ ఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి.

అమ్మకం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ https://www.bankofbaroda.in/e-auction.htm నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి. మరియు https://ibapi.in కూడా చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 8977513912 నందు సంప్రదించవచ్చును.

ప్రదేశం : లక్ష్మీపురం, గుంటూరు, తేది : 15-03-2023 — చీఫ్ మేనేజర్ & ఆథరైజ్డ్ ఆఫీసర్, బ్యాంక్ ఆఫ్ బరోడా

బ్యాంక్ ఆఫ్ బరోడా / बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

లక్ష్మీపురం బ్రాంచి :
డి.నెం. 5-87-6, లక్ష్మీపురం మెయిన్ రోడ్డు, గుంటూరు. ఫోన్ : 0863-2272003

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు అనుబంధం -IV-ఎ (రూల్ 6 (2) & 8 (6) చూడవలెను)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6 (2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత (లు), తనఖాదారు (లు) మరియు హామీదారు (లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / చార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి వున్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు " ఏదైతే ఉన్నదో అదే " ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత (లు) / తనఖాదారు (లు)/హామీదారు (లు)/ సెక్యూర్డ్ అసెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర /ఇ-వేలం తేది & సమయం, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	బకాయి మొత్తము	రిజర్వుధర, ధరావత్తు & బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం/భౌతికం	ఆస్తి తనిఖీ యొక్క తేది&సమయం
ఋణగ్రహీత : మెస్సర్స్ నక్షత్ర కనస్ట్రక్షన్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి యం. యామిని కృష్ణ కుమారి, డోర్ నెం. 6/16/47/48, 16వ లైన్, 3వ క్రాస్ రోడ్డు, అరండల్‌పేట, గుంటూరు - 522002. ప్రొప్రయిటర్ : శ్రీమతి మేడిపల్లి యామిని కృష్ణ కుమారి, భర్త : యం. కిషోర్ చౌదరి, డోర్ నెం. 6/16/47/48, 16వ లైన్, 3వ క్రాస్ రోడ్డు, అరండల్‌పేట, గుంటూరు - 522002. హామీదారు : శ్రీ మేడిపల్లి కిషోర్ చౌదరి, తండ్రి : కొండయ్య, డోర్ నెం. 6-16-47-48, అరండల్‌పేట 16/3, సాయి బాబా గుడి దగ్గర, గుంటూరు - 522002.	గుంటూరు జిల్లా, కొరిటిపాడు సబ్ డిస్ట్రిక్ట్, గోరంట్ల గ్రామ పంచాయితీ ఏరియా, గోరంట్ల గ్రామం, డి.నెం. 402/2సి వద్ద ఎకరా 1.85 సెంట్లు అందలి ఎకరా 0.61 1/2 సెంట్లలోని 500 చ॥గ॥లు లేదా 418.00 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. హద్దులు : తూర్పు : 30 అ॥ రోడ్డు - 54.30 అ॥, దక్షిణం : మొవ్వా రమాదేవి గారి స్థలము - 83 అ॥, పడమర : గుంటూరు డియోసిస్ సొసైటి ఆస్తి - 54.20 అ॥, ఉత్తరం : తాళ్ళ అమర లింగేశ్వరస్వామి గారికి విక్రయించిన ఆస్తి - 83 అ॥	బకాయి మొత్తం : రూ. 1,26,18,534/- (అక్షరాలా ఒక కోటి ఇరవై ఆరు లక్షల పద్దెనిమిది వేల ఐదు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే) + 03-07-2022 నుండి వడ్డీ + చెల్లించని ఇతర ఖర్చులు మొ॥	రిజర్వు ధర : రూ. 77,00,000/- ధరావత్తు : రూ. 7,70,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/- ఈ వేలం తేది & సమయం : ది. 27-04-2023 మ॥ 2.00 గం. నుండి సా॥ 6.00 గం. వరకు	నిర్మాణాత్మక	తేది : 21-04-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి

మరిన్ని వివరాలకు క్యూ ఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి.

అమ్మకం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ https://www.bankofbaroda.in/e-auction.htm నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి. మరియు https://ibapi.in కూడా చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 8977513912 నందు సంప్రదించవచ్చును.

ప్రదేశం : లక్ష్మీపురం, గుంటూరు, తేది : 15-03-2023 — చీఫ్ మేనేజర్ & ఆథరైజ్డ్ ఆఫీసర్, బ్యాంక్ ఆఫ్ బరోడా

బ్యాంక్ ఆఫ్ బరోడా / बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

లక్ష్మీపురం బ్రాంచి :
డి.నెం. 5-87-6, లక్ష్మీపురం మెయిన్ రోడ్డు, గుంటూరు. ఫోన్ : 0863-2272003

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు అనుబంధం -IV-ఎ (రూల్ 6 (2) & 8 (6) చూడవలెను)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6 (2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత (లు), తనఖాదారు (లు) మరియు హామీదారు (లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / చార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి వున్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు " ఏదైతే ఉన్నదో అదే " ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత (లు) / తనఖాదారు (లు)/హామీదారు (లు)/ సెక్యూర్డ్ అసెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర /ఇ-వేలం తేది & సమయం, బయానా మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	బకాయి మొత్తము	రిజర్వుధర, ధరావత్తు & బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం/భౌతికం	ఆస్తి తనిఖీ యొక్క తేది&సమయం
మెస్సర్స్ గీతిక ఎంటర్‌ప్రైజెస్, 1వ లైన్, స్తంబాలగరువు, నారాయణ స్కూల్ వెనుకవైపు, గుంటూరు- 522004. 1) శ్రీ గుంటూరు హేమసుందరామిరెడ్డి, తండ్రి : జి. గోవింద రెడ్డి, అడ్రస్-1 : డోర్ నెం. 2-3-2/1/1ఎ, 1వ లైన్, స్తంబాలగరువు, నారాయణ స్కూల్ వెనుకవైపు, గుంటూరు - 522004. అడ్రస్ -2 : డోర్ నెం. 2-3-2/బి, స్తంబాలగరువు, పోస్టాఫీసు రోడ్డు ఎదురు, గుంటూరు - 522006. 2) శ్రీమతి గుంటూరు కృష్ణవేణి, భర్త : గుంటూరు హేమసుందరామిరెడ్డి , అడ్రస్-1 : డోర్ నెం. 2-3-2/1/1ఎ, 1వ లైన్, స్తంబాలగరువు, నారాయణ స్కూల్ వెనుకవైపు, గుంటూరు - 522004. అడ్రస్ -2 : డోర్ నెం. 2-3-2/బి, స్తంబాలగరువు, పోస్టాఫీసు రోడ్డు ఎదురు, గుంటూరు - 522006. హామీదారులు : 1) శ్రీమతి గుంటూరు నాగేంద్రమ్మ, భర్త : జి. గోవిందరెడ్డి, అడ్రస్ -1 : డోర్ నెం. 2-3-2/1/1ఎ, 1వ లైన్, స్తంబాలగరువు, నారాయణ స్కూల్ వెనుకవైపు, గుంటూరు - 522004. అడ్రస్ -2 : డోర్ నెం. 2-3-2/బి, స్తంబాలగరువు, పోస్టాఫీసు రోడ్డు ఎదురు, గుంటూరు - 522006. 2) శ్రీ గుంటూరు మోహనకృష్ణారెడ్డి, తండ్రి : గోవింద రెడ్డి, డోర్ నెం. 2-3-2/బి, స్తంబాలగరువు, పోస్టాఫీసు రోడ్డు ఎదురు, గుంటూరు - 522006	శ్రీమతి గుంటూరు నాగేంద్రమ్మ గారి పేరిట గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, సర్వే నెం. 67/బి, డోర్ నెం. 2-3-5 వద్ద 309.3/4 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ నివాస భవనం. హద్దులు : తూర్పు : గుంటూరు ఉమాకాంతరెడ్డి గారి ఇల్లు - 56 అ॥, దక్షిణం : 3 అ॥ వెడల్పు పాసేజ్ - 43 అ॥, మరలా దక్షిణం : గుంటూరు సాంబిరెడ్డి గారి ఆస్తి - 38.09 అ॥, పడమర : గుంటూరు సాంబిరెడ్డి గారి ఆస్తి - 47 అ॥, మరలా పడమర : రోడ్డు - 9 అ॥, ఉత్తరం : భవనం అప్పిరెడ్డి గారి ఆస్తి - 81.09 అ॥	బకాయి మొత్తం : రూ. 1,11,76,127.68/- (అక్షరాలా ఒక కోటి పదకొండు లక్షల డెబ్బై ఆరు వేల నూట ఇరవై ఏడు రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే) + 15-07-2022 నుండి వడ్డీ + చెల్లించని ఇతర ఖర్చులు మొ॥	రిజర్వు ధర : రూ. 1,41,00,000/- ధరావత్తు : రూ. 14,10,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/-	నిర్మాణాత్మక	తేది : 21-04-2023 ఉ॥ 11.00 గం॥ల నుండి

ఈ వేలం తేది & సమయం : ది. 27-04-2023 మ॥ 2.00 గం. నుండి సా॥ 6.00 గం. వరకు

మరిన్ని వివరాలకు క్యూ ఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి.

అమ్మకం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ https://www.bankofbaroda.in/e-auction.htm నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి. మరియు https://ibapi.in కూడా చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 8977513912 నందు సంప్రదించవచ్చును.

ప్రదేశం : లక్ష్మీపురం, గుంటూరు, తేది : 15-03-2023 — చీఫ్ మేనేజర్ & ఆథరైజ్డ్ ఆఫీసర్, బ్యాంక్ ఆఫ్ బరోడా

pnb Housing Finance Limited

రిజిస్టర్డ్ ఆఫీస్ : 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22, కె.జి.మార్గ్, న్యూఢిల్లీ - 110001.

పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, జిబి ప్రైమ్ 31-4-363, 1వ అంతస్తు, అరండల్‌పేట, 4వ లైన్, గుంటూరు-522002

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క చాప్టర్ -3 యొక్క సెక్షన్ 13(2), ఈరోజు వరకు సవరించినట్లు నిబంధన 3(1)తో చదివే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు,2002 కింద నోటీసు

వాయిదాలు/వడ్డీ చెల్లింపు విఫలమైనందున రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా/నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం మీ యొక్క రుణ ఖాతా నిరర్థక ఆస్తి (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడిందని ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులకు మేము, పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకపై 'పీఎన్‌బిహెచ్ఎఎల్' గా చదువునది)... సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం"గా చదువునది) యొక్క చాప్టర్ -3 యొక్క సెక్షన్ 13(2) కింద మా అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. అసలు, వడ్డీ యొక్క వాయిదాలు మొదలైన వాటి చెల్లింపులో మీ యొక్క వైఫల్యాలు ఇందులోని అంశాలు. ఇంకా, ఇతర కారణాలతో మీరు డిమాండ్ నోటీసు అందుకోవడం నుంచి తప్పించుకుంటున్నారని మేము విశ్వసిస్తున్నాము, అందుకే మేము పేర్కొన్న చట్టం యొక్క సెక్షన్ 13(2) కింద అవసరమైన ఈ డిమాండ్ నోటీసు ప్రచురణ చేస్తున్నాము. ఈ డిమాండ్ ప్రచురణ తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో, ఈ కింద పేర్కొన్న బకాయి మొత్తాన్ని, తాజాపర్చిన వడ్డీ, ఛార్జీలతో సహా పీఎన్‌బీహెచ్ఎఎల్ చెల్లించవలసిందిగా మీకు పిలుపునివ్వడమైనది. విఫలమైనట్లయితే పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4)లోని అన్ని లేదా ఏదైనా నిబంధనల ప్రకారం అవసరమైన చర్య/చర్యలను పీఎన్‌బీహెచ్ఎఎల్ తీసుకుంటుంది. లేదా రుణగ్రహీతలు మరియు హామీదారుల హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకోవడం సహా హామీగా పెట్టిన ఆస్తులన్నీ లేదా ఏదైనా ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ ఆస్తులపై చట్టంలోని సెక్షన్ 13(4) యొక్క నిబంధనల్లోని అన్నీ లేదా అవసరమైన చర్య/చర్యలను తీసుకుంటుంది. బహిరంగ వేలం, ప్రజల నుంచి కొటేషన్లు, టెండర్లు ఆహ్వానించుట లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా హామీగా పెట్టిన ఆస్తుల వేలం కొరకు ఈ నోటీసు ప్రచురణ తేదీ వరకు పీఎన్‌బీహెచ్ఎఫ్ఎల్ ద్వారా వెచ్చించిన అన్ని వ్యయాలు మరియు ఖర్చులతో కలిపి మొత్తం బకాయిని చెల్లించేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13, ఉప సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా ఆహ్వానించడమైనది. ఇంకా, పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తులను అమ్మకం, లీజు లేదా మరేదైనా ఇతర మార్గంలో బదిలీ చేయకుండా చట్టంలోని 13(13) కింద మిమ్మల్ని నిషేధించడమైనది.

వ.సం.	లోన్ ఎకౌంట్ సంఖ్య(లు)	రుణగ్రహీత & సహ-రుణగ్రహీత యొక్క పేరు/చిరునామా	హామీదారు పేరు/ చిరునామా	రాశక్తు పెట్టబడిన ఆస్తి(లు)	డిమాండ్ నోటీసు తేదీ	డిమాండ్ నోటీసు తేదీ నాటికి మొత్తం బకాయి
1.	NHL/VJWD/ 0220/782029, NHL/VJWD/ 0718/558569 & NHL/VJWD/ 0621/891312	1. శ్రీ నిశ్శంకరరావు రాజా గోవింద్ నాయుడు తండ్రి జయప్రకాష్ నిశ్శంకరరావు, డోర్.నెం. 2 14 117/50/సి, శ్యామలానగర్, 3వ లైన్ ఎక్స్‌టెన్షన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522006, ఇండియా. 2.శ్రీ నిశ్శంకరరావు రాజా గోవింద్ నాయుడు తండ్రి జయప్రకాష్ నిశ్శంకరరావు, డోర్ నెం 8/197, యూనిట్ 1 హేమ్‌చంద్ కాటన్ ఎస్టేట్, ఏటుకూరు బైపాస్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522003. 3. శ్రీ నిశ్శంకరరావు జయప్రకాష్, తండ్రి నిశ్శంకరరావు గోవిందు, డోర్.నెం.2 14 117/50/సి, శ్యామలానగర్, 3వ లైన్ ఎక్స్‌టెన్షన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. 4. జైశ్యామ్ ట్రేడర్స్, డోర్ నెం.8/197, యూనిట్ 1 హేమ్‌చంద్ కాటన్ ఎస్టేట్, ఏటుకూరు బైపాస్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522003. 5. నిశ్శంకరరావు రాజా గోవింద్ నాయుడు, తండ్రి జయప్రకాష్ నిశ్శంకరరావు, పుల్లడిగుంట, వట్టిచెరుకూరు, డి.నం.435/సి, డోర్ నెం.9-360/2, అసెస్‌మెంట్ నం.345, 370, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522017, గుంటూరు.6. నిశ్శంకరరావు జయప్రకాష్, తండ్రి నిశ్శంకరరావు గోవిందు, పుల్లడిగుంట, వట్టిచెరుకూరు, డి.నం.435/సి, డోర్ నెం.9-360/2, అసెస్‌మెంట్ నం.345, 370, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522017, గుంటూరు. 7. జైశ్యామ్ ట్రేడర్స్, పుల్లడిగుంట, వట్టి చెరుకూరు, డి.నం.435/సి, డోర్ నెం.9-360/2, అసెస్‌మెంట్ నం.345, 370, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522017, గుంటూరు, ఇండియా.	ఎన్ఎ	పుల్లడిగుంట, వట్టి చెరుకూరు, డి.నం.435/సి, డోర్ నం.9-360/2, అసెస్‌మెంట్ నం.345, 370, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522017, గుంటూరు, ఇండియా.	26-02-2023	26-02-2023 నాటికి రూ.3,02,30,188.29/- (మూడు కోట్ల రెండు లక్షల ముప్పైవేల నూట ఎనభై ఎనిమిది రూపాయల ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే)

తేదీ: 17/03/2023, ప్రదేశము : గుంటూరు — సం/-(అధీకృత అధికారి), పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్‌లిమిటెడ్ తరఫున

బడ్జెట్‌పై ప్రముఖుల స్పందన

అసత్యాలకు కొనసాగింపే..

విశాలాంధ్ర-గుంటూరు : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్ నాలుగేళ్ళుగా చెబుతున్న అసత్యాలకు కొనసాగింపుగానే భావించాలి. వరుసగా ఐదోసారి అబద్దాల చిట్టాను విజయవంతంగా ప్రవేశపెట్టారు. ప్రతియేటా పేరుకే లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు ప్రకటిస్తున్నారు. ఇంత భారీ బడ్జెట్ ఉన్నప్పుడు ఉద్యోగులకు ప్రతి నెలా 1వ తేదిన జీతాలు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు. నీటి వనరుల అభివృద్ధికి కేవలం 5 శాతం నిధులు మాత్రమే కేటాయించారు. కనీసం 15 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తికావు. ఈ బడ్జెట్ పూర్తిగా అంకెల గారడీనే. అప్పులు ఘనం-అభివృద్ధి శూన్యంగా ఉంది.

– జంగాల అజయ్‌కుమార్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

అంకెల గారడీ

రాష్ట్ర బడ్జెట్ మొత్తం అంకెల గారడి గానే ఉంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. రాష్టంలో ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించే దిశగా ఆంధ్రప్రదేశ్ పయనిస్తోంది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. రాష్ట్ర అప్పులు ఎన్ని అనే విషయంపై శ్వేతపత్రం విడుదల చేయాలి. నాలుగేళ్లలో రూ.9 లక్షల కోట్ల పైచిలుకు అప్పులు చేశారు. జగన్ రెడ్డి రాష్టాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారు. ఆదాయం ఎంతో, ఖర్చు ఎంతో చెప్పలేని పరిస్థితుల్లో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. బుగ్గన ఆర్థిక శాఖా మంత్రిగా కంటే అప్పుల శాఖా మంత్రిగా పేరు తెచ్చుకున్నారు.

– దేగల ప్రభాకర్, టీడీపీ నగర అధ్యక్షులు

అభివృద్ధి రహిత బడ్జెట్

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ రాష్ట్రాభివృద్ధికి దోహదపడే విధంగా లేదు. అంకెల గారడీతో కూడుకున్న బడ్జెట్. రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయింపులు ఏమాత్రం లేవు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా తగు చర్యల ప్రస్తావన లేదు. రాష్ట్రంలోని యువతకు ఉపాధి కల్పించే చర్యలు చేపట్టలేదు. కీలకమైన వ్యవసాయ రంగానికి, సాగునీటి ప్రాజెక్టులకు గత బడ్జెట్ కంటే నిధులు కేటాయింపు తగ్గించారు. విద్యా, వైద్యం, గ్రామీణ అభివృద్ధి, పట్టణాల అభివృద్ధికి నిధులు కేటాయింపు సరిగా లేదు. నవరత్నాల కొనసాగింపుకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ కొత్త పథకాలు ఊసే లేదు. రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న కౌలు రైతుల రుణాలకు ఆటంకంగా ఉన్న చట్టాన్ని మార్చే ప్రతిపాదన లేదు.

– పాశం రామారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి

విద్యారంగానికి కేటాయింపులు తగ్గించాలి

రాష్ట్ర ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విద్యారంగానికి అదనపు నిధులు కేటాయించలేదు. బడ్జెట్‌లో 33 శాతం విద్యారంగానికి కేటాయుంచవలసిన అవసరం ఉందని, ప్రయోగశాలు, డిజిటల్ రూములు, వర్చువల్ రూములు అదనముగా కేటాయించి, శాస్త్ర, సాంకేతిక రంగాలలో పురోభివృద్ధి సాదించే విధంగా ఆ దిశలో బడ్జెట్ కేటాయింపులు ఉండాలి.

– మేకల సుబ్బారావు, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

మత విద్వేషాలు రెచ్చగొట్టడం బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మత విద్వేషాలు రేకెత్తించి తద్వారా లబ్ధి పొందటం బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య అని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్, ముస్లిం జేఏసీ అధ్యక్షులు మహమ్మద్ కలీం విమర్శించారు. కర్ణాటక రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హావేరీలో హిందూ సంఘాల ర్యాలీలో మసీదుపై రాళ్లను రువ్వటంతో పాటు బీజేపీ నేత కేఎస్ ఈశ్వరయ్య ఆజాన్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వ్యంగ్యంగా అల్లాహ్‌కు వినపడదా! లౌడ్ స్పీకర్ ద్వారానే వినపడుతుందా అని ఒక వర్గాన్ని రెచ్చగొట్టేలా మాట్లాడటం ఎన్నికల ప్రచారంలో భాగమేనని, ఇటువంటి ప్రకటనలపై ముస్లిం సమాజం ఆవేశానికి లోను కాకుండ ఆలోచనలతో మెలగాలని ఆయన కోరారు. తెల్లవారుజామున దేవాలయాల్లో 'సుప్రభాతం'తో పూజా ప్రారంభం అవుతుందని మరి సుప్రభాతం లౌడ్ స్పీకర్ ద్వారానే విన వస్తుందని మరి ఎవర్ని మేలుకొలపడానికి పెడతారని దైవాన్ని మేలుకొలపటానికా లేదా దైవ భక్తులకా అని తాము వ్యంగంగా అనగలమన్నారు. అయితే అలా అనటం మా సంస్కారం కాదని, పరమత సహనం పాటించే వారిమని ఆయన హితవుపలికారు. కర్ణాటక రాష్ట్ర ముస్లిం సోదరులు వీటన్నింటిపై ఆలోచన చేసి ఆవేశానికి లోను కాకుండ రానున్న ఎన్నికలలో సరైన నిర్ణయం తీసుకొని ఇటువంటి వివాదాస్పద ఘటనకు పాల్పడుతున్న వారికి సరైన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు.

నెట్ సర్వర్ పని చేయక ఉద్యోగుల కష్టాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నెట్ సర్వీస్ పని చేయకపోవడం వలన ఉద్యోగులందరూ ఇబ్బందులు పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ) జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023 ఆర్థిక సంవత్సరం మార్చితో ముగియనుండగా 14రోజులు మిగిలి ఉండగా బిల్లులు పాస్ చేయడానికి, అప్లోడ్ చేయడానికి సర్వర్ పని చేయకపోవడం వలన ఉద్యోగులందరూ ఒత్తిడికి గురవుతున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం సర్వర్ డేటాబేస్‌ను పెంచి ఉద్యోగులకు, పెన్షనర్లకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: రాష్ట్రంలో జిల్లాల్లో భారీ అతి భారి వర్ష సూచనలు కారణంగా రైతులు పండించిన వరి, మిర్చి, శనగలు, ప్రత్తి పండించి కల్లాల్లో ఆరబోసిన పంటను ముందు జాగ్రత్తగా భద్ర పర్చుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.రమణకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

పాడి పరిశ్రమ సదస్సుకు ధూళిపాళ్ల

విశాలాంధ్ర-పొన్నూరు : గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లో గురువారం ఇండియన్ డెయిరీ అసోసియేషన్ (ఐడీఏ) 49వ డెయిరీ ఇండస్ట్రీ కాన్ఫరెన్స్, ఎక్స్‌పో ప్రారంభోత్సవ వేడుకల్లో సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, సంగం డెయిరీ డైరెక్టర్లు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు. గురువారం ప్రారంభమైన ఈ సదస్సులో కేంద్రం మత్స్య పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ మంత్రి పషోత్తం రూపాల, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి డాక్టర్ సంజీవ్ కుమార్ హాజరయ్యారు. ఈ సదస్సులో ప్రపంచానికి భారతదేశ డెయిరీ అవకాశాలు, సవాళ్లు పాల ఉత్పత్తి నిల్వ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, సొల్యూషన్‌లో సరికొత్త సాంకేతికలు మూడు రోజులు ప్రదర్శించబడతాయని ఈ సదస్సు పాడి పరిశ్రమ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని సంగం డెయిరీ చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి : కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రజలు స్థానికంగా ఎదుర్కొంటున్న మంచినీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు అధికంగా ఉన్నట్లు తన దృష్టికి తీసుకొచ్చారని, అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర అన్నారు. గురువారం స్థానిక 20వ డివిజన్‌లో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యల్ని అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ డివిజన్‌లో నగరంలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మైనార్టీలకు దక్కాల్సిన నిధులను దారి మళ్లించి వారికి తీవ్ర అన్యాయం చేసారు అని, ముస్లిం, మైనారిటీల అభివృద్ధి కోసం టీడీపీ ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే దానికి నిధులు కేటాయించ కుండా వారికి ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో షేక్ రబ్బానీ, మహామద్ రఫీ, ఆదంషా , తన్నీరు కృష్ణ, కోటేశ్వరావు, కరీమున్, గౌశ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధనకై ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా హిందూ కళాశాల కూడలి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి టీడీపీ నాయకులతో కలిసి పూలమాల వేసి కోవెలమూడి రవీంద్ర నివాళి అర్పించారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద చేపట్టిన నిరాహార దీక్షకు ఏఐవైఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్లో రూ.3 వేల కోట్లు కేటాయించి డిపాజిట్లు అన్ని చెల్లించాలని, అలాగే కంపెనీకి చెందిన ఆస్తులు అమ్మి ప్రభుత్వం ఇచ్చిన మొత్తాన్ని జమ చేసుకొని మిగిలిన సొమ్మును బాధితులకు వడ్డీతో సహా చెల్లింపచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి సమర్థ అధికారి నేతృత్వంలో కంపెనీ చేసిన అన్ని రకాల మోసాలు నుంచి కస్టమర్లకు న్యాయం జరిపించాలని, అగ్రిగోల్డ్ కేసులను మాత్రమే రోజు విచారించేటట్లు ఏలూరులోని ప్రత్యేక కోర్టు పరిధిని కేటాయించాలని, కంపెనీ దుర్మార్గాల కారణంగా ఆత్మహత్యలు, అసహజ మరణాలకు గురైన వారి కుటుంబాలకు సీఎం హామీ మేరకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ బడ్జెట్లో అగ్రిగోల్డ్ బాధితులకు రూ.3 వేల కోట్లు కేటాయించి డిపాజిట్‌దారులకు న్యాయం చేయాలని కోరారు.

పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పట్టణ పరిసర ప్రాంతాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతిని ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్, చైర్‌పర్సన్ ఖాలేదా నసీం, ఆర్యవైశ్య వివిధ సంఘాల నాయకులు పొట్టి శ్రీరాములు నిలువెత్తు విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెనాలి పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం, యువజన సంఘం, ఆధ్యాత్మిక సేవా కమిటీ, వాసవి సేవాదళ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బోసురోడ్డులోని పొట్టిశ్రీరాములు ఇంకా పలుచోట్ల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లర్పించారు.

విద్యార్థులు ఇష్టంగా చదవాలి

విశాలాంధ్ర-పొన్నూరు : ప్రతి విద్యార్థి ఇష్టంగా చదవాలని దానికి ప్రతిఫలంగా భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదుగుతారని పొన్నూరు మండలం ఎంఈఓ రుద్రపాటి శోభాచంద్ అన్నారు. శుక్రవారం మండల పరిధి నండూరు జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతి ఫలితాలు పాఠశాలకు నూటికి నూరు శాతం సాధించాలని ఆయన కోరారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం విద్యార్థుల ప్రతిభ రిజిస్టర్లు పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆధార్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-పొన్నూరు : మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆధార్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు కమిషనర్ డాక్టర్ ఎన్.రాధ గురువారం తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

VIRAT CRANE INDUSTRIES LTD.,

CIN No : L74999AP1992PLC014392 Website: www.cranegroup.in
D.No. 25-18-54,OPP.Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, GUNTUR. Ph.: 0863-2223311

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE 3RD QUARTER & 9 MONTHS ENDED ON 31-12-2022 (Rs.In Lakhs)

Sl. No.	Particulars	Quarter Ended 31-12-2022 (Unaudited)	Quarter Ended 30-09-2022 (Unaudited)	Quarter Ended 31-12-2021 (Unaudited)	Nine Months Ended 31-12-2022 (Unaudited)	Nine Months Ended 31-12-2021 (Unaudited)	Year Ended 31-03-2022 (Audited)
1	Total Income from Operations	3295.89	2897.44	2812.59	9146.34	6988.21	9636.92
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	212.55	231.06	221.88	690.19	624.52	801.88
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	212.55	231.06	221.88	690.19	624.52	801.88
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	(823.60)	231.06	221.88	(345.96)	624.52	801.85
5	Total Comprehensive Income for the period (Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax))	(823.60)	231.06	221.88	(345.96)	624.52	801.85
6	Equity Share Capital	2042.38	2042.38	2042.38	2042.38	2042.38	2042.38
7	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	3236.09	4113.18	3630.54	3236.09	3630.54	3760.69
8	Earnings Per Share (of Rs.10/- each) (for Continuing and discontinued operations) - Basic:	(4.29)	0.85	0.81	(2.54)	2.29	2.92
	Diluted:	(4.29)	0.85	0.81	(2.54)	2.29	2.92

Note : 1) The standalone unaudited results for the quarter and nine months ended on **December 31, 2022** were reviewed and recommended by the audit committee in its meeting held on March 16, 2023 and were approved by the Board of Directors in its meeting held on March 16, 2023. The above standalone unaudited results for the quarter and nine months ended December 31, 2022 have been reviewed by the statutory auditors of the Company in terms of Regulation 33 of the SEBI (Listing obligations and Disclosure Requirements) Regulations, 2015 (as amended).
2) This statement has prepared in accordance with the Companies (Indian Accounting Standards) Rules, 2015 (Ind AS) (as amended) prescribed under section 133 of the Companies Act, 2013 (as amended) and other recognised accounting practices and policies to the extent applicable.
3) Estimation uncertainity relating to the global health pandamic on COVID-19: The management has considered the possible effects, if any, that may result from COVID-19 pandamic on amounts relating to trade receivables & inventories. In assessing the recoverability of receivables, as like the Ist wave & 2nd wave, the Company has considered internal and external information upto the date of approval of these financial results including credit reports and economic forecasts. The Company has performed sensitivity analysis on the assumptions used and based on current indicators of future economic conditions, the Company expects to recover the carrying amount of these assets. The impact of global health pandamic may be different from that estimated as at the date of approval of theses financial results and the Company will continue to closely monitor any material changes and future economig conditions.
4) Exception item 6(a) in the standalone unaudited results represents impairment in respect of advances given to various parties and outstanding by more than the period specified under the Limitation Act, 1963 (as amended).
5) Exception item 6(b) in the standalone unaudited results represents impairment in respect of investment in various entities and those entities networth became negative as per audited financial statements as on March 31, 2022. Hence provision for impairment is made based on annual reports of those entities.
6) The Company is presently operating in only one business segment i.e. Dairy Products. The Company is presently operating in only one business segment i.e. Dairy Products.
7) Previous period figures are re-arranged/ re-grouped wherever necessary, in line with the current period presentation.
8) The detailed above said financial results is also available on the website: https://viratcraneindustries.com

Place : GUNTUR
Date : 16-03-2023

on behalf of the Board of Directors
Sd/- G.V.S.L. KANTHA RAO
(Managing Director)

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

అమరజీవి త్యాగఫలితమే తెలుగు రాష్ట్రం

విశాలాంధ్ర-శావల్యాపురం : తెలుగు మాట్లాడే వారందరికీ ప్రత్యేక రాష్ట్రం కావాలని, తన త్యాగం ఫలితంగా తెలుగు రాష్ట్రం సాధించిన మహోన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 122వ జయంతి సందర్భంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు జయంతి రాష్ట్ర ఉత్సవాలుగా జరుపుకోవడం తెలుగు ప్రజలకు ఎంతో గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, ఏఈ వేంకటేశ్వరస్వామి, ఎంఈఓ మద్దికుంట సాంబశివరావు, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, ఎన్ఆర్జీఎస్ కూచిపూడి సుధాకర్, ఏఓ వాణి, జూనియర్ అసిస్టెంట్ భారతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వినుకొండ: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వారు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ గురువారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మరియు వినుకొండ మాజీ శాసన సభ్యులు జి.వి.ఆంజనేయులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసి అమరజీవీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ప్రజల బాగోగుల కోసం పరితపించి ప్రాణాలు అర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు పి.వి.సురేష్ బాబు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి షమీ ఖాన్, టీడీపీ నాయకులు పత్తి పూర్ణచంద్రరావు, గట్టుపల్లి శ్రీనివాస్ రావు, పువ్వాడ కృష్ణ, వాడ నాగేశ్వరరావు, సుంకర శ్రీనివాసరావు, మీసాల మురళీకృష్ణ యాదవ్, సిద్దార్పు ఫరీద్, వెంకటాచారి, దూల నాగార్జున, ఎలిశెట్టి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ: అమరజీవి పొట్టి శ్రీ రాములు జయంతి సందర్భంగా వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆదేశాల మేరకు వినుకొండ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యాలయంలో పొట్టి శ్రీ రాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో గల వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన అమరజీవి మహాపురుషుడు అన్నారు. పొట్టి శ్రీరాములు ఆంధ్రులకు ప్రాతఃస్మరణీయుడు, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకోసం జీవితాంతం కృషిచేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీ రాములని కొనియాడారు.

నకరికల్లు : స్థానిక చౌత్రా సెంటర్ నందు నకరికల్లు ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతిని గురువారం నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి, జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యువజన సంఘం అధ్యక్షులు జూలకంటి సతీష్ మాట్లాడుతూ ఎటువంటి స్వార్థ చింతన లేకుండా తెలుగు వారి కోసం ప్రాణాలను సైతం లెక్క ఆమరణ దీక్ష చేసి అమరజీవి అయ్యారని కొనియాడారు. నకరికల్లు మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు చిన్ని ప్రసన్న మాట్లాడుతూ సువిశాల భారతదేశంలో ప్రత్యేక రాష్ట్రం సాధించి తెలుగు వారి కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచానికి తెలిసేలా చేసిన మహనీయులని తెలిపారు. కాకుమాను మాధవకుమార్, జె.వి.సుబ్బయ్య, కోట శ్రీనివాసరావు, మైలవరపు రామకోటేశ్వరరావు, లఘువరపు జగ్గయ్య, యోచూరి గణేష్, మైలవరపు శివ కోటేశ్వరరావు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గ్రానైట్ లారీలు స్వాధీనం

విశాలాంధ్ర-కారంపూడి: స్థానిక చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ఆగి వున్న 15 గ్రానైట్ లారీలను విజిలెన్స్ అధికారులు బుధవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ అనుమతులు, ఎటువంటి బిల్లులు లేకుండా ప్రకాశం జిల్లా నుండి మహారాష్ట్రకు కారంపూడి మీదుగా వెళ్తున్న లారీలను విజిలెన్సు అధికారులు అడ్డుకున్నారు. ఎటువంటి బిల్లులు లేకపోవడంతో అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

పిడుగు పడి 26 మేకలు మృతి

విశాలాంధ్ర-రెంటచింతల: రెంటచింతల మండలం రెంటాలలో గురువారం సాయంత్రం పడిన పిడుగు ధాటికి 26 మేకలు మృతిచెందాయి. వర్షం పడుతుండగా పొలంలో మేపటానికి వెళ్లిన వీరబోయిన లింగయ్య మేకలు చెట్టు కిందకు చేరాయి. క్షణాలలో పిడుగుపడటంతో మూగజీవాలు చనిపోయాయి. సుమారు రూ.11.50లక్షల విలువ కల్గిన మేకలను కోల్పోయినట్లు లింగయ్య వెల్లడించారు.

పొగాకు పంట చోరి

విశాలాంధ్ర-శావల్యాపురం: రైతు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరిచేస్తున్నారు. సులభంగా డబ్బు పొందవచ్చనే ఆలోచనతో కొంత మంది బృందాలుగా ఏర్పడి పొలాల్లో ఆర బెట్టిన పొగాకు తాళ్లను చోరీ చేయడం మొదలు పెట్టారు. గత సంవత్సరం పిచికలపాలెంలో పొగాకు పంట చోరీకి గురికావడంతో ఆ గ్రామానికి చెందిన రైతులు పొలాల్లోనే రాత్రిపూట కాపాలా ఉంటున్నారు. మంగళవారం రాత్రి గ్రామానికి చెందిన మందపాటి నాగసుబ్బారావు పొలంలోని పొగాకు పంటచోరీకి గురైంది. దీంతో రైతులు ఆందోళనలో ఉన్న సమయంలో బుధవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో గ్రామానికి చెందిన రైతు మబ్బు పట్టి ఉండటంతో పొగాకు వర్షానికి తడవకుండా ఉండేందుకు పట్ట వేయడానికి వెళ్లాడు. ఆసమయంలో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు పొగాకు కట్టిన తాళ్లను తెచ్చేందుకు నిమగ్నమైన్నారు. దీనిని గమనించిన రైతు విషయాన్ని గ్రామంలోని రైతులకు చేరవేశాడు. రైతులు రావటాన్ని గమనించిన వారు అక్కడ నుంచి ఉడాయించారు. పంట పండించినా ఏటువంటి ప్రయోజనం లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హెచ్‌డీఎఫ్‌సీ, ఫ్లిప్‌కార్ట్ ఫస్ట్ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ ప్రారంభం

విశాలాంధ్ర/గుంటూరు: భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ, భారతదేశంలోని స్వదేశీ ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ విస్తృతమైన ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఉనికిని కలిగి ఉన్న ఓమ్నిచానెల్ బి2బి ప్లాట్‌ఫారమ్ ఇండస్ట్రీ-ఫస్ట్ కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్ ను ప్రారంభించింది. ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ సభ్యుల కోసం క్రెడిట్ కార్డ్ డిస్కవర్ గ్లోబల్ నెట్వర్క్ లో భాగమైన డైనర్స్ క్లబ్ ఇంటర్నేషనల్ నెట్వర్క్‌లో ఇది రన్ అవుతుంది. డైనర్స్ క్లబ్ కార్డులు ప్రపంచవ్యాప్తంగా 200 కంటే ఎక్కువ దేశాలలో ఉపయోగించవచ్చు. ఈ సందర్భంగా ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ బిజినెస్ హెడ్ కోటేశ్వర్ ఎల్ఎస్ మాట్లాడుతూ ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్‌లోని సభ్యులు ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ ఆన్‌లైన్ ఖర్చులపై ఐదు శాతం క్యాష్‌బ్యాక్ ఇండస్ట్రీ ఫస్ట్ ఆఫర్‌ను పొందవచ్చన్నారు.

మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు: ఎస్పీ

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని గురువారం జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు అధికారులు ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల అవకశ్యతను చాటిచెప్పిన భవదీయుడు, మహాత్మాగాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు శ్రీరాములు అని అన్నారు. ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు ప్రాణత్యాగానికి పూనుకుని అమరుడైనాడని ఆయన త్యాగం వెలకట్టలేనిదని అన్నారు. ఇటువంటి మహెూన్నత వ్యక్తుల, కార్యసాధకుల అడుగు జాడల్లో నడుస్తూ, మనమందరం వారి ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేయాలని ఆశిస్తున్నానన్నారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నరసరావుపేట డీఎస్పీ విజయ భాస్కర రావు, ఏఆర్ డీఎస్పీ చిన్ని కృష్ణ, సీఐలు భక్త వత్సల రెడ్డి, అశోక్ కుమార్, ఆర్ఐ రవి కిరణ్, ఎస్సైలు పుష్పగుచ్చాలతో నివాళులర్పించారు.

బడ్జెట్‌లో నేతన్నలకు నిరాశ: పిల్లలమర్రి

విశాలాంధ్ర-మంగళగిరి : అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయం తరువాత ప్రధానమైన చేనేత పరిశ్రమను నిర్లక్ష్యం చేసిందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు అన్నారు. మంగళగిరిలోని(వేములపల్లి శ్రీకృష్ణ భవన్లో) ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం రూ.2.79 లక్షల కోట్ల బడ్జెట్‌లో చేనేతకు కేవలం రూ.200 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.39.55 లక్షల కోట్ల బడ్జెట్లో చేనేతకు తీవ్రమైన అన్యాయం జరిగిందని చెప్పిన వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి చేనేతకు రూ.25 వేల కోట్లు కేటాయించాలని పార్లమెంట్‌లో ప్రస్తావన చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ దామాషా పద్ధతి ప్రకారం చూస్తే రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం రూ.2 వేల కోట్లు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే చేనేత పరిశ్రమ జీఎస్టీ వల్ల అనేక ప్రాంతాల్లో కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తుందన్నారు. చేనేతను ఆదుకుంటామని చెప్పిన ఈ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన రూ.200 కోట్లు కేవలం నేతన్నల నేస్తాలకు మాత్రమే ఉపయోగపడుతుందన్నారు. ఆ నేతన్నల నేస్తం కూడా సొంత మగ్గం ఉన్న వాళ్లకు తప్ప మగ్గాల షెడ్యూల్లో కూలి చేసుకునే వాళ్లకు లేదని, ఉపవృత్తులైనటువంటి అచ్చులు అతికేవారు కానీ బదుగ సరిచేసే వారు కానీ రంగులు అద్దకం చేసే వారికి కానీ పన్నెలు కట్టే వాళ్ళ కానీ నాడాలు తయారు చేసే వారికి కానీ ఇలా ఏ విభాగానికి కూడా ఈ నేతన్నల నేస్తం వర్తింపచేయడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చేనేతకు బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు కేటాయించాలన్నారు. లేనిపక్షంలో సంఘం పోరాటానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గజవల్లి వెంకటకృష్ణ, బత్తూరి మోహన్ రావు, మంగళగిరి నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు బత్తులగిరి దొడ్డి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు

విశాలాంధ్ర-గుంటూరు : తెలుగు మాట్లాడే ప్రజలందరికీ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి, మహాపురుషుడు పొట్టి శ్రీరాములు జీవితం తెలుగు ప్రజలందరికీ ఆదర్శనీయమని ఇన్‌చార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు డి.సుధీర్ అన్నారు. అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి సందర్భంగా వింజనంపాడులోని సీఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు మాట్లాడుతూ మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.శైలజ, ఎలిజిబెత్ రాణి, శివకుమారి, డి.చంద్రిక, వ్యాయామ ఉపాధ్యాయులు వీరయ్య తదితరులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో: నేతాజీ సేవా సమితి(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేటలోని బోసుబొమ్మ వద్ద అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ అధ్యక్షులు నారిశెట్టి మల్లేశ్వరరావు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వి.ప్రసాద్, రాజు, కృష్ణ, శ్రీను, దాసు, రఘు, శివ, అజయ్, సుబ్బారావు, రాము తదితరులు పాల్గొన్నారు.

ఖురాన్ గ్రంథంపై శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పెదవడ్లపూడిలో ముస్లిం ఐక్యవేదిక కార్యాలయంలో ఈనెల 22వ తేదీన రంజాన్ నెల ప్రారంభం సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక, నవరంగ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ముస్లిం బాల బాలికలకు ఖురాన్ గ్రంథంపై శిక్షణ తరగతులు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ముస్లిం ఐక్యవేదిక కన్వీనర్ షేక్ జలీల్ హాజరై శిక్షణ తరగతులలో ప్రారంభించారు. రంజాన్ మాసం నెలపాటు జరిగే శిక్షణ తరగతులలో సుమారు 30 మంది బాల బాలికలు శిక్షణ పొందుతున్నారు. మత గురువు ఎం.డి మకారిన్ బాల బాలికలకు శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

విశాలాంధ్ర-మంగళగిరి: ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు ద్వారా తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు, గౌరవం తీసుకువచ్చేందుకు తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యజించిన పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని ఆప్కో చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతిని పురస్కరించుకుని మంగళగిరి మెయిన్ బజారులోని శ్రీరాములు విగ్రహానికి, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కార్యాలయంలో శ్రీరాములు చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 56 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు శాంతి, సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, నేతలు సంకా బాలాజీగుప్తా, ఎండీ ఫిరోజ్, శివరామిరెడ్డి, ప్రసాద్, రాము తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి విజ్ఞాన్‌లో 'సృజనాంకుర-2కే23'

విశాలాంధ్ర-గుంటూరు : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలనే ఉద్దేశంతో భారీ ప్రణాళిక, వ్యయంతో తమ యూనివర్సిటీ జాతీయస్థాయి సృజనాంకుర ఆవిష్కరణలను శుక్రవారం నుంచి రెండురోజుల పాటు నిర్వహిస్తోందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో విజ్ఞాన్ సృజనాంకుర-2కే23 పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షిబ్‌పూర్‌లోని ఐఐఈఎస్‌టీ డైరక్టర్ ప్రొఫెసర్ పార్థసారథి చక్రబర్తి, కర్ణాటక-మైసూర్‌లోని ఎక్సెల్‌సాఫ్ట్ టెక్నాలజీస్ ఫౌండర్ అండ్ సీఈవో సుధన్వ ధనంజయ హాజరుకానున్నారని వెల్లడించారు. శనివారం జరిగే ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఇన్నోవేటర్ సుధాన్శు మణి, న్యూఢిల్లీలోని బోట్‌ల్యాబ్ డైనమిక్స్ ఎండీ డాక్టర్ సరిత అహల్వాత్, నూకాన్ ఏరోస్పేస్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ అరవింద్ కె.సింగ్, ఏపీ ప్రభుత్వ ఐ అండ్ పీ అడ్వైజర్ రాజీవ్ వైఎస్సార్ హాజరవుతారన్నారు. సృజనాంకురలో భాగంగా భారీ స్థాయిలో శాస్త్ర, సాంకేతిక వైజ్ఞానిక ప్రదర్శన ఉంటుందని, అంతర్జాతీయస్థాయి నైపుణ్యం, నాణ్యతతో కూడిన వేలాది ప్రయోగ నమూనాలను విద్యార్థులు ఈ సందర్భంగా ప్రదర్శించనున్నారని పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాల నుంచి 15 వేల మందికిపైగా విద్యార్థులు ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, సృజనాంకుర-2కే23 పోటీల విజేతలకు రూ.9 లక్షల విలువైన నగదు బహుమతులను అందజేస్తామని తెలిపారు.

కాన్షీరామ్ జయంతి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మాన్యశ్రీ కాన్షిరామ్ 89వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు గురువారం దళిత బహుజన నాయకులు, బహుజన మహాసభ రాష్ట్ర అధ్యక్షులు జీఆర్ భగత్‌సింగ్. భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్‌ల ఆధ్వర్యంలో గుంటూరు ఏసీ కళాశాల ఎదురుగా ఉన్న కాన్షిరామ్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు తిప్పబత్తిన గోవిందు. భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు దొడ్డ రాజేంద్రప్రసాద్, రావినూతల కమల కుమారి, భీమ్ భారత జిల్లా నాయకులు ఎర్రగుంట్ల సుజాతరావు తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగాలను భావితరాలకు తెలపాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పొట్టి శ్రీరాములు త్యాగాలను భావితరాలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా గురువారం హిందూ కాలేజీ కూడలిలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే ముస్తఫా ఆర్యవైశ్యులతో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేకంగా తెలుగువారికి రాష్ట్ర కావాలని 58రోజులు పాటు ఆమరణ దీక్ష చేసి ప్రత్యేక తెలుగు రాష్ట్రం సాధించారని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట శివాలయం చైర్మన్ మొగిలి సతీష్, ఆర్యవైశ్య ప్రముఖులు టీఎల్వీ వీరాంజనేయులు, ఈశ్వరరావు, లక్ష్మణ్, కొత్తూరి వెంకట నరసింహారావు, గౌరీ శంకర్, పుల్లారావు, అమర శ్రీనివాస్, నగేష్ తదితరులు ఉన్నారు.

వాయుగుండం ప్రభావంతో రైతుల ఆందోళన

విశాలాంధ్ర-తాడికొండ : వాయుగుండం ప్రభావంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ రబీ సీజన్లో రైతులు మిర్చితోపాటు జొన్న మొక్కజొన్న మినుము పెసర సెనగ పంటలను విస్తారంగా సాగు చేస్తున్నారు. కొన్నిచోట్ల ఇప్పటికే రెండు పర్యాయాలు మిర్చి కోతలు కోశారు. పంట కల్లాలపై ఉంది. పలుచోట్ల జొన్న మొక్కజొన్న శనగ పంటలను కోశారు. ఈ పంటలు సైతం పొలంపై ఉంది. అయితే వాతావరణ శాఖ అధికారులు వాయుగుండం ప్రభావంతో వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పడంతో రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు నా నా అగచాట్లు పడుతున్నారు. మిర్చి పంటను కాపాడుకునేందుకు పరదా పట్టాలను సిద్ధం చేసుకుంటున్నారు.

పిడుగుపాటుకు గురై యువకుడు, 30 మేకలు మృతి

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : పిడుగుపాటుకు గురై యువకుడు, 30 మేకలు మృతి చెందిన సంఘటన విజయపురిసౌత్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం మండలంలోని చింతల తండా గ్రామానికి చెందిన రామావత్ సైదా(17) రోజు మేకల కాపరిగా వెళుతూ ఉండేవాడు. అదే మాదిరిగా గురువారం ఉదయం 10 గంటలకు తనకున్న 40 మేకలను మేపేందుకు ఎయిర్‌పోర్ట్ సమీపంలోని పొలాల్లోకి తీసుకువెళ్లాడు. మధ్యాహ్నం ఉన్నట్లుండి ఒక్కసారిగా పిడుగులు, ఉరుములతో కూడిన వర్షం కురవడంతో పొలంలోని చెట్టు క్రిందకు మేకలను తోలుకొని వెళ్లాడు. అదే సమయంలో చెట్టుపై పిడుగు పడటంతో 30 మేకలతో పాటు, రమావత్ సైదా షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అధికారులకు సమాచారాన్ని అందించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి ఎన్క్వాస్ ధ్రువీకరణ పత్రం

విశాలాంధ్ర-మేడికొండూరు : మండల పరిధిలోని మందపాడు గ్రామ ప్రభుత్వ ఆసుపత్రికి గుంటూరు డీఎంహెచ్ఓ శ్రావణ్ బాబు ఆ గ్రామ సర్పంచ్ ఆవుల సంజీవరెడ్డికి గురువారం ఎన్క్వాస్ ధ్రువీకరణ పత్రం అందజేశారు. గత సంవత్సరం ఏప్రిల్ నెలలో జాతీయ వైద్య ఆరోగ్య బృందం మందపాడు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, ఆసుపత్రిలో ఉన్న మౌలిక సదుపాయాలను, ఆసుపత్రి పనితీరుపై నివేదికను జాతీయ వైద్య ఆరోగ్య కేంద్రం వారికి సమర్పించారు. వీరి నివేదిక ఆధారంగా జిల్లాలో మందపాడు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి ఎన్నిక కావడంతో, ప్రతి సంవత్సరం ఆసుపత్రి అభివృద్ధి కోసం రూ.3 లక్షలు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తరపున రావడం జరుగుతుందని మందపాడు గ్రామ సర్పంచ్ ఆవుల సంజీవరెడ్డి తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రతి అధికారికి, గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలలో ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.దేశంలో భాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం మరువలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మొహిద్దీన్ సాహెబ్, గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెంటచింతల: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు గురువారం రెంటచింతలలో ఘనంగా జరిగాయి రామాలయం కూడలిలో ఉన్న విగ్రహానికి ఆర్యవైశ్యసంఘం మాజీ అధ్యక్షుడు వైవి సైదయ్య పూలదండ వేసి నివాళి అర్పించారు. పేదలకు వస్త్రదానం చేశారు. పాలువాయిలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి దుర్గి మార్కెట్ యార్డు డైరక్టరు కొక్కండ్ల బ్రహ్మం నివాళి అర్పించారు. రెంటచింతల కార్యక్రమంలో ఎన్ శ్రీనివాసరావు, నాళం మట్టపల్లి, ఆకుల నరసింహారావు మనిగండ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభల నిర్వాహకులకు అవగాహన

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని శానంపూడి శివారు బొందిలిపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అడవి పేరంటాలమ్మ తిరుణాళ్ల ఈనెల 22వ తేదీన జరగనున్న నేపథ్యంలో ప్రభ నిర్వాహక కమిటీ సభ్యులతో అవగాహన కార్యక్రమాన్ని దేవాలయ ఆవరణంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభ కమిటీ సభ్యులకు ఎస్ఐ గల్లా రవికృష్ణ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ప్రభలను ఏర్పాటు చేసుకోవాలని, ఆలయ పరిసర ప్రాంతాల్లో పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని, ప్రభలపై రాజకీయ ప్రసంగాలు చేయరాదని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా తిరునాళ్లకు మూడు వైపులా పార్కింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆలయంలో భక్తులకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సోమేపల్లి వీరాంజనేయులుకి తెలిపారు. సర్పంచ్ బోడాల వీరాంజనేయులు, కార్యదర్శి ముంద్రు మనోహర్ పాల్గొన్నారు.

సత్తాచాటిన ములకలూరు యువకుడు

విశాలాంధ్ర-నూజెండ్ల : సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన కాపూరి కృష్ణ చైతన్య చదువులో సత్తాచాటి ములకలూరు గ్రామానికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. వైద్య కళాశాలలో ఉచితంగా సీటు సాధించి తన కలను సాకారం చేసుకోవడంతో పాటు తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలకు అనుగుణంగా లక్ష్యసాధనకు నిరంతరం తపించాడు. కోట్లాది రూపాయల విలువైన వైద్య విద్య ఆ విద్యార్థి దరికి చేరింది. కష్ట సుఖాలు తాము అనుభవించిన పేదరికాన్ని పిల్లలు అనుభవించకూడదనే తల్లిదండ్రుల ఆలోచనలకు అనుగుణంగా సమాజానికి సేవ చేసే ఉన్నతమైన స్థాయికి చేరుకోవాలనే తమ కలలను నెరవేర్చాడు. పేదరికాన్ని రుచిచూస్తూ పెరిగిన ఆ విద్యార్థి వైద్య వృత్తి బాటలో పయనిస్తూ నిరుపేదలకు చేయూత నందిస్తాను అంటున్నాడు నూజెండ్ల మండలం ములకలూరు గ్రామానికి చెందిన కాపూరి శ్రీనివాసరావు వెంకటరత్నం దంపతుల కుమారుడు కృష్ణ చైతన్య. గ్రామంలో నాలుగు దశాబ్దాలకు పైగా కాపూరి శ్రీనివాసరావు వ్యవసాయమే జీవనంగా సాగిస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. భార్య వెంకటరత్నం భర్తకు చేదోడు వాదోడుగా ఉంటూ తన కుమారుడును డాక్టర్ చేయాలనే తండ్రి ఆశయానికి తోడు కుమారుడు కష్టపడి చదివి వైద్య విద్యలో ఉచితంగా సీటు సాధించాడు. తన తల్లిదండ్రుల ఆశయాన్ని, తన కలను నెరవేర్చుకున్నాడు. గ్రామస్తులు కృష్ణ చైతన్యకు అభినందనలు తెలిపారు.

వక్ఫ్ బోర్డు డైరెక్టర్‌గా మస్తాన్ షరీఫ్

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండలంలోని లగడపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ షేక్ మస్తాన్ షరీఫ్ గురువారం వక్ఫ్ బోర్డు డైరెక్టర్‌గా నియమితులయ్యారు. మస్తాన్ షరీఫ్‌కు మండల వైసీపీ నాయకులు బత్తుల కోటేశ్వరరావు, రాజేంద్ర కుమార్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు నంబూరు శంకరరావు చొరవతో పల్నాడు జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్‌గా ఎన్నుకున్నందుకు శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని షరీఫ్ తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో కష్టపడ్డ ప్రతి నాయకుడికి మంచి పదవులు లభిస్తున్నాయని ఆయన అన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

విశాలాంధ్ర-శావల్యాపురం: రోడ్డు ప్రమాదాల నివారణకు రహదారులపై పటిష్ట చర్యలు చేపట్టామని నరసరావుపేట డిఎస్పీ విజయభాస్కర్ రావు అన్నారు. మండలంలోని పొట్లూరు శివారు కృష్ణాపురం గ్రామం వద్ద ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్లను అతికించిన డ్రమ్ములను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను పరిశీలించి రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు మరియు జిగ్‌జాగ్‌లో రేడియం స్టిక్కర్స్ అతికించిన ఇసుకతో నింపిన డ్రమ్స్ ను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని తెలిపారు. ఆమన వెంట స్థానిక ఎస్సై గల్లా రవికృష్ణ, సిబ్బంది ఉన్నారు.

ఎస్సీ ఎస్టీ కేసుపై విచారణ

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని పొట్లూరు గ్రామానికి చెందిన ఇరువురి వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కావడంతో నరసరావుపేట డిఎస్పీ విజయభాస్కర్ రావు గురువారం విచారణ చేపట్టారు. ఘర్షణ జరిగిన ప్రదేశాన్ని డీఎస్పీ పరిశీలించి పిర్యాదుదారుడు పొట్లూరు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ ముట్లూరి మణికంఠను విచారణ చేసి వివరాలను రికార్డు చేశారు. అనంతరం సాక్షులైన ఎఎన్ఎం విజయలక్ష్మి, మహిళా పోలీస్ ఓర్సు వీర గురవమ్మని విచారణ చేశారు. కేసు దర్యాప్తులో ఉందని, విచారణ పూర్తైన తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని డీఎస్పీ తెలిపారు. డీఎస్పీ వెంట స్థానిక ఎస్సై గళ్ళా రవికృష్ణ, సిబ్బంది ఉన్నారు.

19 నుంచి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-పిడుగురాళ్ళ : పట్టణంలోని కళ్యం టౌన్ షిప్‌లో గల స్కాలర్స్ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ నెల 19 నుంచి రాష్ట్రస్థాయి కార్క్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు మనోజ్ క్రికెట్ క్లబ్ సభ్యుడు కొమ్మ మహేష్ తెలిపారు. ఈ టోర్నమెంట్ ఉత్తమ ప్రతిభ గల వారికి వారి సామర్థ్యం నిరూపించుకోవడానికి గొప్ప వేదికగా తోడ్పడుతుందన్నారు. ఇక్కడ జరిగే మ్యాచ్‌లను వీక్షించేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సెలెక్షన్ కమిటీ మెంబెర్ నాగరాజు రానున్నారని తెలిపారు. ఈ టోర్నమెంట్‌కి ప్రథమ బహుమతిగా లక్ష రూపాయల నగదు, షీల్డ్, రెండవ బహుమతిగా రూ.60 వేలు, షీల్డ్, మూడో బహుమతి రూ.30 వేలు, షీల్డ్‌తో పాటు మరికొన్ని ప్రోత్సాహక బహుమతులు కలవని నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను చాటుకోవాల్సిందిగా కోరారు.

పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర-దుర్గి : తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని అమరణ నిరాహారదీక్ష చేపట్టి ప్రాణాలు అర్పించిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని ఆయన ప్రాణత్యాగ ఫలమే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని ఇన్‌చార్జ్ గ్రంథాలయ అధికారిణి మాచర్ల మెర్సీ అన్నారు. శాఖ గ్రంథాలయంలో గురువారం పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాగర్, జంగా వంశి, బాబురావు, వెంకట్రామయ్య, దీనయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో: తెలుగు బాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి అసువులు బాసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, జడ్పీటీసీ ఎస్.యల్లమంద అన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ చాట్ల శాంతరమేష్, ఎంపీటీసీ కటకం గోపాల్, ఏఓ శివప్రసాద్, కటకం చినవెంకటయ్య, గోపాల్, ఏపీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో: పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలమే ఆంధ్ర రాష్ట్రం సిద్దించిందని తహశీల్దార్ జి.రమేష్ కుమార్ అన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దుర్గి బస్టాండ్ సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.

CHANGE OF NAME

I, **GONUGUNTLA SUDHEER** (Old Name) S/o. GONUGUNTLA VENKATESWARLU, R/o. Door No. 26-34-54/2A, AT Agraharam 8th Lane, Guntur, Guntur District - 522004, Andhra Pradesh, have changed my name to **GONUGUNTLA SUDEER**. Hereafter my name is known as **GONUGUNTLA SUDEER.**

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచ్ వారి సూచనలు పొంది యిందు మూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... **రుసుం చంద్రశేఖర్ గారి భార్య రుసుం వెంకట సైదమ్మ** గారి ఆస్తిని తనక పెట్టుకొని ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు, క్లయిములు ఉన్నచో **7** రోజులలోపు తెలియచేయవలెను. నరసరావుపేట రీ, జిల్లా, గురజాల సబ్-రిజిస్ట్రార్ వారి యిలాకా దాచేపల్లి మండలం దాచేపల్లి నగర పంచాయితీ, నారాయణపురంలో గ్రామ **డి.నెం 563**లో చేరిన 10వ వార్డు డోర్ నెంబర్ : 2-10-395, **1183007507** అసిస్మెంటు నెంబర్ కలిగి నాకు హక్కు కలిగిన **108.68 చ:** గజముల స్థలములో కట్టబడిన ఆర్.సి.సి దాబా లోగిలికి హద్దులు **తూర్పు:** కోలా సత్యనారాయణ రెడ్డి గారి ఖాళీస్థలం, **దక్షిణం:** చింత రామారావు గారి ఖాళీస్థలం, **పడమర:** పంచాయితీ బజారు, **ఉత్తరం:** ఎస్.కె. ఖాదర్ బాష గారి ఖాళీస్థలం ఈ హద్దుల మధ్య **108.68 చ:గజముల** స్థలములో కట్టబడిన ఆర్.సి.సి దాబా లోగిలి. DOC NO : 2940/2006, SRO గురజాల.

ఎం.వి. సుబ్బారావు
అడ్వకేట్, గుంటూరు.

దస్తావేజు, పట్టాదారు పాసు పుస్తకం పోయినవి

వీర్ల సీతారామయ్య అను నేను నా భార్య **వీర్ల కృష్ణవేణి** (లేటు)కి పసుపు కుంకుమ కింద తన తండ్రి ద్వారా గిఫ్ట్ డిడి తో రిజిస్ట్రేషన్ కాబడిన **సర్వేనెంబర్ 358-41-2 లో గల 70** సెంట్ల భూమికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజు , పాస్ పుస్తకాలను జిరాక్స్ తీయించుకునేందుకు నా ద్విచక్ర వాహనంలో పెట్టుకొని అంజిరెడ్డి హాస్పిటల్ ప్రక్కసందులో గల నా ఇంటినుండి ఎమ్మార్వో ఆఫీస్ వైపు వెళుతుండగా మార్గము మధ్యలో పోగొట్టుకుంటిని. తిరిగి వచ్చి చూసి, చుట్టువక్కల వారిని విచారించిన డాక్యుమెంట్ దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల **80963 75043**కి తెలియజేయురని కోరడమైనది.

నోటీసు

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాచర్ల వారి కోర్టులో
EA /23, E.P NO 5/2014, O.S 96/2012
బిట్వీన్ :
బొలినేడి తులసమ్మ (డైడ్)
Lrs
బొలినేడి రంగమ్మ మరియు 2 Others
.... పిటీషనర్స్
మరియు
కోట ఆదెయ్య, తండ్రి నారయ్య మరియు 2 Others.
To,
1) కోట లక్ష్మయ్య, తండ్రి ఆదయ్య, R/O. ఓబులేసుని పల్లె, దుర్గి మండలం. R-2
2) కోట శ్రీనివాసరావు, తండ్రి ఆదెయ్య, ఓబులేసుని పల్లె, దుర్గి మండలం, పల్నాడు జిల్లా. R-3

పై నెంబరు **E.P**లో **D.H.R** తులసమ్మ, ఆమె వారసులు చనిపోయినందున వారసులను చేర్చుటకు పిటీషన్ దాఖలు చేసి సదరు వారసుల గురించి మీకు గల అభ్యంతరములు తెలియజేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు మీకు నోటీసు పంపినను మీరు నోటీసును తీసుకొనడం లేదు. కనుక పై నెంబరు **E.P**లో **D.H.R** వారసుల గురించి మీకు గల అభ్యంతరములను **ది.31-3-2023న ఉదయం10-30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగాను లేదా శ్రీ కోర్టు వారి అన్ని ప్రశ్నలకు బదులు ఇవ్వగల న్యాయవాది ద్వారా గాని హాజరు కావలెయును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడునని తెలియజేయుడం అయినది.
వాయిదా తేదీ. 31-03-2023.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
గంధ్రకోట శ్రీనివాసరావు
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది
మాచర్ల - 522426.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

ఆధార్ నవీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ వేగంగా చేపట్టాలని సచివాలయాల సిబ్బందిని కలెక్టర్ కె.విజయకృష్ణన్ ఆదేశించారు. గురువారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాలలోని చిన్నారులందరికి ఆధార్ నమోదు చేయాలని చెప్పారు. జిల్లా జనాభాలో 97 శాతం ఆధార్ కార్డులు ప్రజలకు ఉన్నాయని మిగిలిన వారందరికీ కార్డులు ఇచ్చేలా చూడాలన్నారు. జిల్లాలో 57 సచివాలయాలలో ఆధార్ కేంద్రాలు నడుస్తున్నాయని ఆ కేంద్రాల్లో నవీకరణ ప్రక్రియ కొనసాగించాలన్నారు. అంగన్‌వాడి కేంద్రాలలో 75,680 మంది ఐదేళ్ల లోపు చిన్నారులు లబ్ధి పొందుతు న్నారని వారందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డుల ఇవ్వాలన్నారు. 25,790 మంది చిన్నారులను ఆధార్‌లోకి తీసుకువచ్చారని వారందరికీ పేర్లు, వేలి ముద్రలు తీసుకోవాలన్నారు. మిగిలిపోయిన 49,890 మంది చిన్నారులకు ఆధార్ కార్డులు లేవన్నారు. జిల్లాలో 1888 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ప్రతిరోజు కనీసం 30 కేంద్రాలలో 1710 మంది చిన్నారుల వివరాలను ఆధార్ కార్డుల వెబ్ సైట్లోకి నిక్షిప్తం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పదేళ్ల తరువాత తప్పనిసరిగా నవీకరణ చేయించుకోవాలన్నారు. ఈ సమావేశంలో సి.పి.ఓ జి.భరత్ కుమార్, ఆధార్ జిల్లా కో-ఆర్డినేటర్ అశోక్ బాబు, సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం పిల్లలకు ఉచిత విద్య అందించాలి

జిల్లాలో విద్యా హక్కు చట్టం క్రింది ప్రైవేట్ పాఠశాలల్లో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. గురువారం బాపట్ల కలెక్టర్‌లో పాఠశాల యాజమాన్యంతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం క్రింద 25 శాతం ఆర్థికంగా వెనుకబడిన ఎస్.సి,ఎస్. టి.బి.సి, మైనార్టీ పిల్లలకు పాఠశాలల్లో అడ్మిషన్లు ఇవ్వాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు విద్యతో పాటు నైతిక విలువలు నేర్పించాలన్నారు. ప్రైవేట్ పాఠశా లలు నేటి సాయంత్రంలోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవా లని ఆదేశాలు ఇచ్చామన్నారు. పాఠశాలల్లో విద్యా హక్కు చట్టాన్ని తెలియజేసే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పాఠశాల ప్రాంగణంలో హెల్ప్ డెస్క్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. పిల్లల ఆరోగ్య సంరక్షణ చేపట్టాలన్నారు. పిల్లలకు చిన్న వయస్సు నుండే క్రమశిక్షణ నేర్పాలన్నారు. పిల్లలపై అత్యాచారాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, బాపట్ల, పర్చూరు డివిజనలకు సంబంధించిన ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

విశాలాంధ్ర - పిట్లవానిపాలెం : ఆంధ్రరాష్ట్ర సాధనకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు పొన్నూరు శ్రీనివాసరావు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ తునుగుంట్ల శ్రీనివాసరావు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మున్నం చిన్న సుబ్బారెడ్డి అన్నారు. ఆయన జయంతి వేడుకలను గురు వారం పిట్లవానిపాలెం శాఖా గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఆంధ్రరాష్ట్రం కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయం, త్యాగం వృథాకావన్నారు. ఆయన చేసిన త్యాగాన్ని ఎవరు మరువలేనిదని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు గొడవర్తి రామారావు, సూరే శ్రీనివాసరావు, సూరె రమేష్, జె. వెంకటేశ్వరరావు, తాడికొండ నాగ మురళి, వై.శివ నాగేశ్వరరావు, పిట్టు తిరుమల బ్రహ్మారెడ్డి, పెద్దపల్లి బీడీసీ వై. రాఘవ, అద్దేపల్లి ప్రదీప్, బేతాళం సుబ్బరాజు, అక్కల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పర్చూరు: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు స్థానిక శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి గురువారం ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరజీవి సేవలను, ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో ప్రాణత్యాగం చేసిన ఘనటనలను ఆర్యవైశ్య ప్రతినిధులు కొనియాడారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యం సంఘం మండల అధ్యక్షులు బాపనపల్లి భాస్కరరావు, దేవస్థాన కమిటీ అధ్యక్షులు శ్రీరాం వెంకటసుబ్బారావు, వాసవీ క్లబ్ కార్యదర్శి కొత్తూరి వెంకటేశ్వరరావు, కోశాధికారి మామిడిపాక కిరణ్‌కుమార్, సంఘ ప్రతినిధులు ఉన్నారు.

చీరాల : ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు అమరజీవని, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడని ప్రధానోపాధ్యాయులు బి సాల్మన్ రాజు అన్నారు. గురువారం శ్రీరాములు జయంతి పురస్కరించుకుని పేరాల ఆంధ్ర రత్న మునిసిపల్ హైస్కూల్‌లో ఘనంగా నివాళులర్పించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ బోధించిన సత్యము,అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, గాంధీ, కుమార్ వెలుగొండా రెడ్డి కృష్ణమోహన్, యల్లమందేశ్వరరావు ప్రసన్నకుమారి, పవని భానుచంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల టౌన్ : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను పట్టణంలోని ఏరియా వైద్యశాలలో ఘనంగా నిర్వహించారు. వైద్యశాలలో ఉన్న అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి వైద్య సిబ్బంది నివాళులర్పించారు. వైద్యశాల సూపరింటెంట్ డాక్టర్ సిద్ధార్థ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రం కోసం 58 రోజులు నిరాహారదీక్ష చేసి తెలుగు ప్రత్యేక రాష్ట్రానికి ఏర్పాటుకు కృషి చేసిన ఘనుడు అమరజీవి శ్రీరాములని తెలియజేశారు. అలాగే బాపట్ల ఆర్యవైశ్య సంఘం పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అమరజీవి జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వైద్యులు, డిఎస్పి ఏ శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొత్త మాస సత్యనారాయణ పాల్గొన్నారు.

వేటపాలెం : పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా వేటపాలెం ఎస్సై జి సురేష్, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరకా సురేంద్ర ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై జి సురేష్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలము మన ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని ఆయన చేసిన త్యాగము మరువలేనిదని ఆయన కొనియాడారు. ఆయన అడుగుల జాడలలో యువత నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం అధ్యక్షుడు ప్రత్తి సుబ్బారావు, సంఘసంస్కర్త గుడిమోటి శేఖర్ బాబు మండలంలోని పుర ప్రముఖులు పాల్గొన్నారు.

కర్లపాలెం : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కర్లపాలెం సచివాలయం వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం వాసవి క్లబ్ కార్యవర్గం తూనుగుంట్ల లక్ష్మణ్ కుమార్, తాడికొండ వెంకటేష్, గోపీనాథ్, కర్లపాలెం వాసవి క్వీన్స్ యక్కల శ్వేతా, మువ్వల రాజేశ్వరి, నాళం అనిత, ఆర్యవైశ్య సంఘం తూనుగుంట్ల వెంకట సుబ్బారావు, రాయవరపు సుబ్బారావు, బొలిశెట్టి రాంబాబు, పానుగంటి సోమశేకర్, కోడూరి చంద్ర, సర్పంచ్ నక్క లలిత కుమారి, సెక్రటరీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతిని మండలంలో గురువారం ఘన ంగా నిర్వహించారు. భట్టిప్రోలు

వాసవీక్లబ్ అధ్యక్షులు బుర్లె సుబ్బారావు ఆధ్వర్యంలో స్థానిక రథం సెంటరులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిడిసిపి బ్యాంక్ మేనేజర్ మాటూరి మల్లేశ్వరరావు, క్లబ్ సభ్యులు తూనుగుంట్ల సాయిబాబా, తమ్మన రమేష్‌బాబు, కూరాళ్ళ రవికుమార్, బొలిశెట్టి శ్రీనివాసరావు, బేర్లె కిరణ్‌కుమార్, పాపారావు, ఎం. సాంబశివరావు, బుర్లె రాంప్ర సాద్, వెంకటేశ్వరరావు, మహా వెంకగటేశ్వరరావు, శనగపల్లి శ్రీనివాసరావు, వనితక్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వెల్లటూరులో : మండలంలోని వెల్లటూరు వాసవీక్లబ్ అధ్యక్షులు నాగళ్ళ ఆంజనేయులు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు, మహాత్మాగాంధి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ సభ్యులు నంబూరు నాగభూషణరావు, నంబూరు తేజ, గోలి చంద్రయ్య, నంబూరు ప్రసాద్, సుగుల ప్రసాద్, పవన్, దేవకీ ప్రసాద్, కూరాళ్ళ మాధవ, నంబూరు నవీన్, గోలి రమేష్, నంబూరు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి: అమరజీవి పొట్టి శ్రీరా ములు 123వ జయంతి వేడుక లను గురువారం అద్దంకిలో ఆర్యవైశ్య ప్రముఖులు ఘనంగా నిర్వహించారు. మెయిన్ బజారులో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కూరపాటి రామకోటేశ్వరరావు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

గడప గడపలో కోనకు అపూర్వ స్పందన

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతికి అపూర్వ స్పందన వస్తుంది. వైసీపీ పాలనలో కుటుంబానికి అందిన లబ్ది వివరాల బ్రౌచర్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతిపై పూలవర్షం కురిపిస్తున్నారు. పూలమాలలు దృశాలువాలుతో ఘనంగా సత్కరించి స్వాగతిస్తున్నారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజాక్షేత్రంలో అందిస్తున్నటువంటి సంక్షేమ ఫలాల పంట దేశానికి ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు. గురువారం పట్టణంలోని సంజీవ్‌గాంధీ కాలనీలో పర్యటించి ప్రజలకు ప్రభుత్వ పాలనపై ప్రచారం చేశారు. రాష్ట్ర ప్రజల కొరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ ఫలాలు దేశంలోని పలు రాష్ట్రాలు ముఖ్యమంత్రులు జగన్మోహన్ రెడ్డి యొక్క విధానాలను అనుసరించడం హర్షించదగిన విషయమన్నారు అదేవిధంగా బాపట్ల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సారథ్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను కాకుండా ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ మధు, వాలంటీర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

బడ్జెట్‌లో చేనేతకు అన్యాయం: బాలాజీ

విశాలాంధ్ర - భట్టిప్రోలు : చేనేత పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకువస్తామని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయింపులో తీరని అన్యాయం చేస్తుందని ఎ.పి. చేనేత కార్మిక సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీ ఆరోపించారు. గురువారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రెండు లక్షల 79 వేల 279 కోట్ల బడ్జెట్‌లో వివిద విభాగాలకు కోటానుకోట్ల రూపాయలు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయం తరువాత రెండవ పెద్ద పరిశ్రమగా గుర్తింపు పొందిన చేనేతకు బడ్జెట్లో కేవలం 200 కోట్లు రూపాయలు మాత్రమే కేటాయించి ద్రోహం చేసిందని బాలాజీ అన్నారు. కనీసం రెండు వేల కోట్ల రూపాయలైనా చేనేతకు కేటాయించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. ఇప్పటికే జీఎస్టీ కారణంగా చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకు పోతుందన్నారు. బడ్జెట్లో ప్రభుత్వం కేటాయించిన 200 కోట్ల రూపాయలు కూడా కేవలం నేతన్న నేస్తంకు మాత్రమే ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. నేతన్న నేస్తం కూడా సొంత మగ్గం ఉన్న వాళ్లకు తప్ప మగ్గాల షెడ్యూల్లో పని చేస్తున్న కార్మికులకు వర్తించడంలేదని బాలాజీ అన్నారు.

మైనర్ బాలికపై వృద్ధుడి అత్యాచారం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : తాతయ్య అంటూ ఇంటికి వెళ్ళిన మైనర్ బాలికపై సభ్యసమాజం తలదించుకునేలా ఓ వృద్ధుడు పశువులా పలు మార్లు అత్యాచారానికి పాల్పడిన సంఘటన వెల్లటూరు గ్రామంలో వెలుగు చూసింది. భట్టిప్రోలు ఎస్.ఐ. వై. సురేష్ గురువారం విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన 60 ఏళ్ళ వృద్ధుడు పోతార్లక రామారావు ఇంటి ప్రక్కనే నివాసం ఉంటున్న 5వ తరగతి చదువుతున్న 11 ఏళ్ళ బాలికకు మాయమాటలు చెప్పి పలు మార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుంటూ కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చదివించుకుంటున్నారు. పాఠశాల నుంచి వచ్చిన తరువాత బాలిక ప్రక్కనే నివాసం ఉంటున్న రామారావు ఇంటికి వెళ్ళి లోటి పిల్లలతో ఆటలాడుకుంటూ ఉంటుండేది. ఈ క్రమంలో రామారావు గత 5 రోజులుగా పలు మార్లు పొలం వెళ్ళి వద్దామంటూ బాలికను తీసుకుని వెళ్ళి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలికకు కడుపు నొప్పిగా ఉందని బాలిక బుధవారం తల్లికి చెప్పగా ఎందుకు కడుపు నొప్పి వస్తుందని ఆరా తీయగా రామారావు తాతయ్య నన్ను పొలం తీసుకుని వెళ్ళి బట్టలు ఊడతీసి నా మీద పడుకునేవాడని నొప్పిగా ఉందని చెప్పగా ఈ విషయం మీ అమ్మ నాన్నలకు చెప్పవద్దని బెదిరించాడని తెలపడంతో తల్లి రామారావును నిలదీసింది. గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌లో తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బాలికను వైద్య పరీక్షలకు పంపి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

రోటరీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చీరాల : పేదలకు తమ వంతు సహకారం అందించడం వలన ఆత్మ సంతృప్తి లభిస్తుందని కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవాలని డాక్టర్ ఇస్టర్ల బాబురావు అన్నారు. గురువారం కిడ్నీ పేషేంట్ కి వైద్య ఖర్చుల నిమిత్తం ఏడువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబురావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వైకుంఠపురానికి చెందిన మద్దిబోయిన సుబ్రమణ్యంకి ఆర్థిక సహకారం అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మెగా అప్రెంటిస్ మేళాను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రభుత్వ మరియు ప్రైవేటు ఐటిఐ కళాశాలలో 2022 సంవత్సరమునకు ముందు వివిధ ట్రేడ్ లలో శిక్షణ పూర్తి చేసుకుని ఉత్తీర్ణులై సర్టిఫికెట్ పొందినవారు ఈనెల 20వ తేదీన టిఆర్ఎస్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో జరిగే మెగా అప్రెంటిస్ మేళాను సద్వినియోగపరుచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ జి.హల్దాలల్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ మేళాలో జిల్లాలోని అనేక ప్రముఖ కంపెనీ వారు వారికీ కావాల్సిన అభ్యర్థులను నేరుగా ఎన్నిక చేసుకుంటారన్నారు ఈ మెగా అప్రెంటిస్ మేళాకు హాజరయ్యే విద్యార్థులు తమ ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలు పాన్ కార్డు ఆధార్ కార్డు బ్యాంక్ ఎకౌంటు మరియు పాస్పోర్ట్ ఫోటోలతో హాజరు కావాలన్నారు మరిన్ని వివరాల కోసం 9398650408 నంబర్కు ఫోన్ చేసి వివరాలను పొందాలన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచండి

విశాలాంధ్ర - బల్లికురవ : గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా వలసలు పోకుండా ఉండేందుకు జాబు కార్డు ఉన్న ప్రతికూలికి రోజువారి పని కల్పించాలని తద్వారా కూలీల సంఖ్య పెంచాలని అద్దంకి ఏపిడి రాజేష్ సూచించారు.గురువారం మండల కేంద్రమైన బల్లికురవలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులు ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్న దృష్ట్యా ఉదయాన్నే పనులకు రావాలని,ప్రభుత్వం ద్వారా కూలీలకు అన్ని రకాల వసతులు పనులు చేసే వద్ద కల్పిస్తామన్నారు.జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వందరోజుల పని కల్పిస్తామన్నారు.రోజువారి కూలీ 250 తగ్గకుండా ఉండేవిధంగా కనీసం నాలుగు గంటలైనా పనులు చేయాలన్నారు.గ్రామాలలో ప్రజలకు ఉపయోగపడే చెరువులు, కాలువలు, కుంటలు పూడికతీత పనులు గుర్తించి పనులు చేయించాలని అధికారులకు సూచించారు. ఒకరి జాబు కార్డు ద్వారా మరొకరు పనులకు వస్తే చర్యలు తప్పమన్నారు. జాబ్ కార్డ్ లేని వారు తక్షణమే జాబు కార్డుకి దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు పాల్పడినట్లు ఎవరైనా ఫిర్యాదులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈయన వెంట గ్రామ సర్పంచి పందిరి అంజిబాబు,ఏపీవో బాలకృష్ణ నాయక్,టిఏ శ్రీనివాసరావు,రాజు తదితరులు ఉన్నారు.

వెదుళ్లపల్లి జాతీయ రహదారిపై ట్రాక్టర్ బోల్తా

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : బాపట్ల మండలం వెదుళ్లపల్లి జాతీయ రహదారిపై స్టువర్టుపురం దగ్గర ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలుకాగా స్థానికులు, వాహనచోదకులు డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు. ట్రాక్టర్ పై ఉన్న వ్యక్తి స్వల్ప గాయాలతో క్షేమంగా బయటపడ్డారు. వెదుళ్లపల్లి ఎస్సై నాగ శ్రీను సంఘటన స్థలానికి ప్రమాదానికి గల కారణాలు సేకరిస్తున్నారు.

ఉగాది నాటికి నూరు శాతం గృహ నిర్మాణాలు ప్రారంభం కావాలి

- డీఆర్‌డీఏ పీడీ బి.అర్జునరావు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : తెలుగు సంవత్సరాది ఉగాది నాటికి నూరు శాతం గృహ నిర్మాణాలు ప్రారంభం జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని డిఆర్‌డిఎ పిడి బి. అర్జునరావు అన్నారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు -1 లేఅవుట్‌లో త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం తదితర వసతులు కల్పించబడినప్పటికి గృమ నిర్మాణాలు ఎందుకు ప్రారంభం కాలేదని అధికారులను అర్జునరావు ప్రశ్నించారు. నిర్మాణానికి నేల అనువుగా ఉన్న చోట్ల నిర్మాణాల తప్పనిసరిగా ప్రారంభం కావాలని ఆయన తెలిపారు. డ్వాక్రా సంఘాలలోని మహిళలకు గృమ నిర్మాణానికి రూ. 35 వేలు ఋణం అందించాలని ఇప్పటి వరకు ఋణం తీసుకునేందుకు ముందుకు రాని లబ్ధిదారుల వివరాలను సేకరించి సకాలంలో ఋణం అందించి గృహ నిర్మాణాలను ప్రారంభించేలా అవగాహన కల్పించాలని పలు సూచనలు చేశారు. స్థలం పొందిన ప్రతి ఒక్క లబ్ధిదారుడు గృమ నిర్మాణాలు ప్రారంభించి అధికారలకు సహకరించాలని అర్జునరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎం. హనుమంతరావు, గృహ నిర్మాణ శాఖ ఎఈ రావూరి సౌమ్య, ఏరియా కోఆర్డినేటర్ రమాదేవి, ఎపిఎం శోభన్, సిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : 2019 పదవ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు అబ్దుల్ కలాం పురస్కారం ద్వారా రూ. 20 వేలు నగదు బహుమతి పొందిన విద్యార్థి వేల్పూరి హేమసాయి గణేష్‌కు ప్రభుత్వం ద్వారా వచ్చిన ట్యాబ్‌ను స్థానిక తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ పి. మల్లికార్జునరావు గురువారం అందజేశారు. అదే విదంగా 2022 పదవ తరగతి పరీక్షలలో గణితంలో ద్వితీయస్థానం సంపాధించిన విద్యార్థిని పెరికల చాందినీకి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు టి.వి. గుర్నాధరావు జ్ఞాపకార్థం కుమారుడు సారధి అందించిన నగదు బహుమతిని అందజేశారు. పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఖద్దరు మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి. రామకోటేశ్వరరావు, ఉపాధ్యాయులు సిహెచ్. ఉమామహేశ్వరరావు, కె. కోటేశ్వరమ్మ, శ్రీనివాసరావు, మురళీధరరావు, అనూల్ హక్, శ్రీసత్యరత్న తదితరులు పాల్గొన్నారు.

రేపు జగదాంబికా దేవి వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - భట్టిప్రోలు : కొరిన కోర్కెలు తీర్చే తల్లిగా చుండూరు మండలం తొట్టెంపూడి గ్రామంలో కొలువైయున్న శ్రీ జగదాంబిక దేవి వార్షికోత్సవ వేడుకలను శనివారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు లక్కిరెడ్డి రామకృష్ణారెడ్డి తెలిపారు. అమ్మవారి వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం ఉదయం అమ్మవారికి పంచామృతం అభిషేకం, విశేష అభిషేకం, సామూహిక కుంకుమార్చన, విశేష శిఖరాభిషేకం, నవ హారతులు మంత్రపుష్పం వంటి కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం అన్నప్రసాదాలు జరుగుతాయన్నారు. సాయంత్రం 6 గంటలకు వీరారెడ్డిచే భజన కార్యక్రమం జరుగుతుందని రామకృష్ణారెడ్డి తెలిపారు. అమ్మవారి వార్షికోత్సవ వేడుకల్లో భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారి దర్శించుకుని తరించవల్సిందిగా రామకృష్ణారెడ్డి కోరారు.

పొలంలో పాము కాటుకు గురైన రైతు

విశాలాంధ్ర-అద్దంకి : చెరుకు పొలంలో పనిచేసేందుకు వెళ్ళిన రైతును పాము కరచిన సంఘటన మండలంలోని సాధునగర్ గ్రామంలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. సాధునగర్ గ్రామానికి చెందిన పసుపులేటి సుధాకర్ గురువారం ఉదయం తన చెరుకు పొలంలో పనిచేస్తుండగా సుధాకర్‌ను రక్తపింజర్ పాము కరచి తీవ్రంగా గాయపరచింది. సమాచారం అందుకున్న అద్దంకి 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని రైతుని చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు వైద్యం చేసి పరిస్థితి విషమంగా ఉండటంతో అతనిని మెరుగైన వైద్యం కోసం ఒంగోలులోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బల్లికురవ : గ్రామాల్లో పారిశుధ్యంపై అధికారులు, సర్పంచులు ప్రత్యేక చర్య తీసుకోవాలని రోడ్డు పక్కనే ఉన్న ఎరువు దిబ్బలు, చెత్తకుప్పలను తొలగించాలని డిఎల్‌పీఓ శ్రీనివాసరావు, ఎంపీడీవో సిహెచ్ కృష్ణ సచివాలయ సిబ్బందికి సూచించారు. గురువారం మండల పరిధిలోని కొత్తూరు గ్రామ సచివాలయానీ శ్రీనివాసరావు, వెలమవారిపాలెం గ్రామ సచి వాలయాన్ని ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా పనిచేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అదే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకాన్ని వారి పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలతో కలిసి వారు భోంచేశారు. ఈఓపిఆర్డి సీతామహాలక్ష్మి,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది ఉన్నారు.

పేదలకు పథకాలు అందేలా చర్యలు

విశాలాంధ్ర - చీరాల : అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, సచివాలయానికి వచ్చే అర్జీలు ఎప్పటి కప్పుడు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ జీవిగుంట ప్రభాకర్ అన్నారు. గురువారం తహసీల్దార్ ప్రభాకర్ రామకృష్ణపురం సచివాలయం, అంగన్వాడీ కేంద్రం చీరాల లే అవుట్‌లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభాకర్ మాట్లాడుతూ సచివాలయానికి మీ సేవ ద్వారా వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రజలపై ప్రేమతో బాధ్యతల పట్ల ఇష్టంగా పనిచేయాలని సచివాలయనికి వచ్చే ప్రజలు వందశాతం సంతృప్తి వ్యక్తం చేసేలా పనిచేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు సక్రమంగా పోషకాలు అందించాలని, రికార్డులు క్రమపద్ధతిలో పెట్టుకోవాలని అన్నారు. నివేశన స్థలాలు పొందిన లబ్ధిదారులకు త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసి ఉగాది నాటికి అందించాలని కాంట్రాక్టర్లకు సూచించారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

విశాలాంధ్ర-అద్దంకి : జగనన్న ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయాలని తహశీల్దార్ సుబ్బారెడ్డి గృహ నిర్మాణ శాఖ అధికారులకు సూచించారు. గురువారం ఆయన వేలమూరిపాడు లేఅవుట్‌లో జరుగుతున్న గృహ నిర్మాణాలను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని త్వరతగతిన గృహాలను నిర్మించుకోవాలని లబ్ధిదారులకు తహశీల్దార్ సూచించారు.

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల : మహనీయుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకుని లక్ష్యాలను చేరుకోవాలని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 122వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సిబ్బందితో కలిసి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహనీయుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆదర్శప్రాయుడని అప్పటిలో మద్రాస్ రాష్ట్రంలో వున్న తెలుగు మాట్లాడే 11 జిల్లాలను ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో శ్రీ పొట్టి శ్రీరాములు మద్రాసులో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించి పట్టు వీడకుండా తన నిరాహార దీక్షను కొనసాగించి రాష్ట్ర సాధన కొరకు అమరుడైనారని గుర్తు చేశారు. ఆయన త్యాగం ఎప్పటికీ తెలుగు ప్రజలు మరవరాదన్నారు. యువత మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి. మహేష్ , డీసీఆర్బీ డి.ఎస్.పి జి.లక్ష్మయ్య , జిల్లా ఎస్.బి ఇన్స్పెక్టర్ ఏ. శ్రీనివాస్ , వెల్ఫేయిర్ ఆర్ఐ బి.శ్రీకాంత్ నాయక్ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో పొట్టిశ్రీరాములుకు నివాళి

విశాలాంధ్ర - బాపట్ల : అమరజీవి పొట్టి శ్రీరాములు 122వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కలెక్టర్ విజయకృష్ణన్ జేసీ డాక్టర్ కె. శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నేడు శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-పర్చూరు: శనగల కొనగోలు కేంద్రం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు వైసీపీ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ ప్రారంభిస్తారని పర్చూరు మండల వ్యవసాయ అధికారి ఎస్ రామ్మోహనరెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.5,330 కొనుగోలు చేస్తారని, పంటను ఈకేవైసీ నమోదు చేసుకున్న రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రం ప్రారంభానికి హజరుకావాలని ఆయన కోరారు.